
# బాధ్యులెవరు?

— చిన్నకోట సుశీలాదేవి —



**రంగు** రంగులతోరణాలతోనూ, రకరకాల బల్బులతోనూ, స్కూలు ఆవరణ వెలిగిపోతోంది ! ఆ ఆవరణలో ఒక ప్రక్కగా అందంగా అలంకరించబడిన వేదిక మీద—మైక్ ముందు నిలబడి ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ ఆవేశంతో ఉపన్యాసం చెప్తోంది.

ఆ వేదిక ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని సుజాత ఆవిడ చెప్పే విషయాల్ని జాగ్రత్తగా వింటోంది : సుజాత ఆస్కూల్లో పనిచేస్తున్న ఇంగ్లీషు టీచరు.

"పిల్లలు పుత్తమ పౌరులుగా రూపొందాలంటే వారికి సరైన వాతావరణం కల్పించాలి! కేవలం పుట్టుకను బట్టి మనిషి గొప్పవాడు కాడు. ఆ గొప్పతనం పూర్తిగా అతడు పెరిగే పరిస్థితుల మీద ఆధారపడి వుంటుంది. ఒక వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా రూపొందించేవి విద్య, పోషణ, శిక్షణ ! పిల్లలకు సక్రమ శిక్షణ ఇచ్చి, మంచి గృహవసతులు కల్పించి నట్లైతే ప్రతి బాలుడూ పుత్తమ పౌరుడిగా తయారవుతాడు. ఆ పరిస్థితులే బాగుండకపోతే ఆ బాలుడు ఎంతటి దుర్మార్గుడయినా, అవడానికి అవకాశం వుంది.

ఇక్కడున్న తల్లిదండ్రులకు నేను ముఖ్యంగా చెప్పేదేమిటంటే — పిల్లలు పెరిగే మొక్కల్లాంటి వారు. ఏ చిన్న గాలికైనా వంగిపోతారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు బాగా పెరగడానికి తగిన వాతావరణం కల్పించాలి."

ఆవిడ మాటలు వింటోన్న సుజాతకు రాము జ్ఞాపకం వచ్చాడు.

రాము సుజాత పక్కింట్లో వుంటాడు. రాము తండ్రి ఏదో చిన్నకంపెనీలో గుమస్తా. అతడికి నలుగురు పిల్లలు. రాము పెద్దవాడు, పదేళ్లుంటాయి.

రాము తండ్రి రోజూ తాగొచ్చి నానారభస చేస్తుంటాడు. ఆ గొడవ భరించలేక ఒక రోజు సుజాత అతడిని అడిగింది—

"రోజూ తాగుతారెందుకండీ ! ఆరోగ్యం దెబ్బతింటుంది కదా, మానెయ్యకూడదూ !"

దాని కతడు ఒక వెర్రినవ్వు నవ్వి —

"మానలేనమ్మా! సరదాగా మొదలెట్టింది వ్యసనంగా మారింది ! ఏం చెయ్యను !", అన్నాడు.

ఆ మాటలకి అతని మీద జాలిపడాలో, కోపగించుకోవాలో తెలీలేదు సుజాతకి.

రాము ప్రక్కవీధిలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో అయిదోక్లాసు చదువుతున్నాడు.

సాయంత్రం స్కూలునుండి రాగానే పుస్తకాల సంచీ ఇంట్లో పడేసి సుజాత దగ్గరకు పరిగెట్టుకు వస్తాడు సుజాత అప్పుడే స్కూలు నుండి వచ్చి వంట ప్రయత్నంలో వుండేది రాముతో కబుర్లు చెపూ్త వంట పూర్తి చేస్తుంది

రాము ఎక్కువగా తమ ఇంటి విషయాలే చెప్తుంటాడు. వాడికి తల్లి, తమ్ముడు, చెల్లెళ్ళంటే ఎంతో ప్రేమ! తండ్రి పేరెత్తితే వాలు మండిపడతాడు!

"టీచర్! మా క్లాసు పిల్లలందరూ అమ్మా నాన్నలతో షికారు వెడుతుంటారు. కానీ నే నలా ఒక్కసారీ వెళ్లలేదండీ! కనీసం మా నాన్న ఒక్కసారికూడా మాతో నవ్వుతూ మాటాడుట లేదండీ! మా నాన్న, అందరి నాన్నల్లా ఎందుకు వుండడండీ!"

పదేళ్ళ రామూ అమాయకంగా అడుగుతుంటే సుజాత హృదయం ద్రవించిపోయేది.

ఒక్కోరోజు రాము ఏడుస్తూ వచ్చేవాడు — వచ్చి — "టీచర్! ఈ మధ్య అమ్మ కూడా నాతో సరిగ్గా మాట్లాడ్డం లేదండీ, మేము కనిపిస్తే చాలు తిడ్తోంది!" అనేవాడు.

భర్త త్రాగుడు — ఇంట్లో దారిద్ర్యం — పిల్లల ఆకలి ఏడ్పులు— ఏ తల్లైనా ఎలా భరించగలదు? తనలోని కోపాన్ని, బాధని, ఎదురుగా కన్పిస్తున్న పిల్లలపై చూపుతుంది. అది సహజం. ఆవిడ స్థితికి జాలిపడింది సుజాత.

ఏడుస్తున్న రాముని దగ్గరకు తీసుకుని, ఏవో ఓదార్పు మాటలు చెప్పేది.

సాధారణంగా రామూ వయసు పిల్లలు ఆటలంటే ఎక్కువ ఇష్టం చూపుతారు కానీ రామూకు చదువంటే ఆసక్తి ఎక్కువ. ఎప్పుడూ పుస్తకాలు ముందేసుకుని చదువుకుంటూ వుంటాడు.

రాము బాధలు—అతడికి చదువుమీద ఉన్న ఆసక్తి గమనించి —

"రామూ! నువ్వు నా దగ్గర వుండిపోకూడదూ! హాయిగా చదువుకుందువు గాని!" అని అడిగింది సుజాత!

రాము తల అడ్డంగా తిప్పుతూ—

"వుహూఁ రాను టీచర్! నేను వచ్చేస్తే అమ్మనీ, తమ్ముడినీ, చెల్లెళ్లను ఎవరు చూస్తారు! నేను బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం చేసి వాళ్ళకు కడుపు నిండా అన్నం పెడ్తాను! మంచి మంచి బట్టలు కొనిస్తాను!" అన్నాడు.

ఆ వయసుకే వాడికున్న ఆలోచనలు సుజాతకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. వాడి కోరికలు తీర్చమని మనసులో భగవంతుడిని ప్రార్థించేది

"మీటింగయిపోయింది సుజాత గారూ, ఇంకా కూర్చున్నారేమిటి?"

కొలీగ్ మాటలకి ఈ లోకంలోకి వచ్చింది సుజాత. మెల్లగా లేచి హ్యాండ్ బ్యాగ్ పుచ్చుకుని ఇంటిదారి పట్టింది!

* * *

సూర్యుడు పశ్చిమ సముద్రంలోకి క్రుంగిపోతున్నాడు!

చీకటి తెరలు లోకాన్ని కప్పేస్తున్నాయి!

తమ ఇంటి అరుగు మీద రామూ మోకాళ్లపై తలవాల్చి కూర్చున్నాడు.

రాముకి చీకటంటే భయం.

రోజూ సాయంత్రం వేళ—

అరుగుమీద కూర్చుని—

జారిపోతున్న వెలుగునీ—

ముసురుకుంటున్న చీకటినీ చూస్తూ భయపడిపోతుంటాడు!

"దేవుడా! చీకటి పడకుండా చెయ్యి!" అంటూ ప్రార్థిస్తుంటాడు.

చీకటి పడి రాత్రి అయితే... రాక్షసుడు లాటి నాన్న వస్తాడు! ఇల్లంతా చిందులు త్రొక్కుతూ రంకెలు వేస్తాడు! అడ్డంవచ్చిన పిల్లల్ని చావబాదేస్తాడు!

అన్నం, కూరలూ వండలేదని అమ్మని చచ్చేట్టు కొడతాడు.

ఇంట్లో ఏం తేందే అమ్మ మాత్రం ఎలా వండుతుంది? కానీ నాన్న అదేం తెలుసుకోకుండా అందర్నీ తిడ్తాడు, కొడ్తాడు! అలా అందర్నీ తిట్టీ, కొట్టీ అలసిపోయి మంచం మీద పడి గుర్రుపెట్టి నిద్రపోతాడు!

ఆ తర్వాత తెల్లారి లేచి మళ్లీ ఎక్కడికో వెళ్లి పోతాడు!

రామూకి జ్ఞానం వచ్చినప్పుడుండీ రోజూ జరుగుతోన్న గొడవే ఇది!

తండ్రి అలా కొట్టి వెళి పోయాక తల్లి రామూని దగ్గరకు తీసుకుని ఏడుస్తూ—

"నాయనా! రామూ! నేనీ బాధలు భరించలేకుండా వున్నానురా! నువ్వు త్వరగా పెద్దవాడివై, బాగా చదువుకుని పెద్ద ఉద్యోగం చెయ్యాలి! నా కష్టాలు తీర్చాలిరా!" అనేది.

తల్లి ఏడుపు చూసి రామూ కూడా ఏడ్చేవాడు. తండ్రిమీద విపరీతమైన కోపం వచ్చేది.

కాని తండ్రిని ఏం చెయ్యగలడు?

అమ్మ చెప్పినట్లు బాగా చదవాలి. పెద్ద ఉద్యోగం చేసి ఎంతో డబ్బు సంపాదించి అమ్మ బాధలు తీర్చాలి, అనుకునేవాడు.

అందుకే ఒక్కరోజు కూడా మానకుండా స్కూలుకి వెళ్లేవాడు. ఆకలితో కడుపు మండుతున్నా— చదివేవాడు. కిర్సనాయిలు లేని రోజున వీధిలైటు క్రింద కూర్చుని చదివేవాడు.

"రామూ!"

రామూ తలెత్తి చూశాడు!


సుజాత రామూ దగ్గరికి వచ్చింది.

"రామూ! అలా వున్నావే!" తలమీద చెయ్యివేసి ఆప్యాయంగా అడిగింది.

రాము కళ్లవెంట నీళ్లు జలజలా రాలాయి.

"అమ్మకి జొరం!" అన్నాడు దుఃఖాన్ని ఆపుకుంటూ. సుజాత కరిగి పోయింది.

హిమ హెయిరాయిల్ కంపెనీ అభివృద్ధి చేయడానికి గాను సేల్స్ రిప్రజెంటేటివ్ పోస్ట్‌కి ఇంటర్వ్యూకొచ్చానండి!!!



"ఎప్పటి నుంచి!"

"నిన్నటి నుండి! అంతేకాదు టీచర్! రాత్రి నుండి తమ్ముడూ, చెల్లెళ్లు ఏం తినలేదు. వాళ్లు ఆకలికి ఏడుస్తోంటే అమ్మ కర్రతో కొట్టింది!"

మోకాళ్లమీద తల పెట్టుకుని ఏడ్చాడు.

"రామూ! వూరుకో! ఏడవకు!" ఓదార్చింది సుజాత.

రామూ తలెత్తి "టీచర్! మీ ఇంట్లో నాకేవన్నా పనిప్పించండి. చేస్తాను!" అన్నాడు.

"రామూ!"

"అవును టీచర్! నాన్న డబ్బులివ్వడు! ఇంట్లో ఏం లేవు. తమ్ముడూ, చెల్లెళ్లూ ఆకలికి ఏడుస్తూంటే చూడలేకుండావున్నాను. అమ్మకి జ్వరం మందిప్పించాలి టీచర్! మీ రేపని చెప్తే అది చేస్తాను" అంటూ ప్రాధేయ పడ్డాడు.

"రామూ! అలాగే చేద్దువుగానీ! ముందిది తీసుకో!" అంటూ బ్యాగ్‌లో నుండి పది రూపాయల నోటు తీసి ఇవ్వబోయింది!

"వద్దు టీచర్! పనిచేశాకే తీసుకుంటా"

"ఫర్వాలేదు! అడ్వాను ఇస్తున్నా తీసుకో! అమ్మకి మందుకొను" అంది బలవంతం చేస్తూ

రామూ తల అడ్డంగా తిప్పాడు.

"వద్దు టీచర్! పని చేశాకే ఇవ్వండి!"

రామూ ఆత్మాభిమానానికి ముగ్ధురాలైంది సుజాత.

"సరే! పని చెప్తారా!" అంది

రామూ సంతోషంగా ఆమె వెంట వెళ్ళాడు!

పని ఇస్తానందేగాని రామూకి చెప్పదగ్గ పనేం కనబడలేదు. కానీ రామూని ఏదో విధంగా ఆదుకోవాలి. ఊరికే ఇస్తే డబ్బు

# బాధ్యులెవరు?

తీసుకోడు గదా!

ఆలోచించి— తన ఇంటి ముందున్న మొక్కలకు నీళ్లు పోయడం— బజారు నుండి సరుకులు తెచ్చి పెట్టడం రామూ పనులుగా కేటాయించింది

రామూ వుత్సాహంగా చెయ్యసాగాడు.

సుజాత దగ్గర పని చేస్తున్నా రామూ చదువుకునిగాని పడుకునేవాడు కాదు! ఇప్పటి వరకూ పుస్తకాలు అరువు తెచ్చుకుని చదువుకుంటున్నాడు. స్వంతంగా పుస్తకాలు కొనుక్కోవాలని కొద్దికొద్దిగా డబ్బులు కూడబెడుతున్నాడు.

* * *

ఒకరోజు వుదయాన...

ఏవో బిగ్గరగా అరుపులు వినిపిస్తోంటే రామూకి మెలకువ వచ్చింది.

కళ్లు తెరిచాడు

ఎదుటి దృశ్యం చూసి తెల్లబోయాడు.

వారం రోజుల తర్వాత— ఇంటి కొచ్చిన తండ్రి తల్లి చెయ్యి పుచ్చుకుని మంచం మీద నుండి క్రిందికి ఈడుస్తున్నాడు.

తల్లి బిగ్గరగా అరుస్తోంది!

"ఆ డబ్బులు తీసుకోకు అవి రామూ కష్టపడి పనిచేసి సంపాదించుకొన్నవి. నువ్వు సంపాదించి వాళ్లకు పెట్టాల్సింది పోయి వాడుసంపాయించుకొస్తే అవితీసుకుంటావా? సిగ్గులేదూ!"

"ఏంకూశావ్! ఇన్నాళ్లూ ఎవడు సంపాదించాడే! నీ బాబు ఇచ్చాడా! నా ఇష్టం! తీసుకుంటా! మొగుడిని—నన్నే ఎదిరిసా వా!" అంటూ భార్యని వంగదీసి దభీ దభీ మని కొట్టసాగాడు.

"అయ్యో బాబోయ్! చంపేస్తున్నాడు! నాయనా రామూ చచ్చిపోతున్నానురా" తల్లి ఏడుస్తోంది

తను దాచుకున్న డబ్బు తీసుకున్నా బాధ కలగలేదు రామూకి

కానీ తల్లిని అలా కొడ్తోంటే చూడలేక పోయాడు

తండ్రి మీద విపరీతమైన కోపం వచ్చింది.

ఏదైనా చెయ్యాలి—

తండ్రి బారినుండి తల్లిని రక్షించాలి!

ఎలా! ఎలా!

ధైర్యంచేసి తండ్రి దగ్గరకెళ్లి అతని చెయ్యి పుచ్చుకుని వెనక్కి లాగాడు

కానీ తండ్రి విదిలించేశాడు!

ఆ విసురుకు దూరంగా వెళ్లి పడ్డాడు రాము.

పిల్లలు ఏడుస్తున్నారు.

తండ్రి తల్లిని ఎడాపెడా బాదేస్తున్నాడు.

తల్లి ఏడుస్తోంది.

రామూ హృదయం బ్రద్దలవుతోంది.

విసురుగా లేచాడు

పిచ్చిగా అటూ, ఇటూ తిరుగుతూ వంటింట్లోకి వెళ్ళాడు ఎదురుగా రోకలి బండ కన్పించింది అది తెచ్చి తల్లిని కొడుతున్న తండ్రి నెత్తిమీద ఒక్కటి వేశాడు.

తండ్రి మొదలు నరికిన చెట్టులా కింద పడ్డాడు


మళ్లీ తల మీద గట్టిగా కొట్టాడు.

తల రెండు చెక్కలైంది తండ్రి ఒక పెద్ద కేక పెట్టి ప్రాణం వదిలాడు


ఇల్లంతా రక్తం ఏరులా ప్రవహిస్తోంది.

రామూ కోసం కొన్న పుస్తకాలు చూపి అతడిని ఆశ్చర్యపరచాలని వచ్చిన సుజాత ఎదుటి దృశ్యం చూసి కొయ్యబారి పోయింది.

రక్తపు మడుగులో రామూ తండ్రి ...

TARA-806.



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## దేవుని ప్రేమ

శరీరం ఆరోగ్యంగా దృఢంగా ఉండి లోకంలోని సుఖాలు అనుభవిస్తూ ఉన్నంత మాత్రాన మానవత్వం పరిపూర్ణం కాదు. పారమార్థిక బుద్ధి కూడా ఉండాలి దైవభక్తి కూడా ఉండాలి. దేవునిపై నిర్మలమైన భక్తి వుంటే, అతనికి మనపై ప్రేమ కలుగుతుంది. మన పనులు నెరవేరుతాయి. దేవుని మహత్యాన్ని గ్రహించగలిగినప్పుడే యథార్థమైన భక్తి ఏర్పడుతుంది. ఆ దేవుని అవతార రూపాన్ని సామాన్య వ్యక్తిగా భావించకూడదు. అలా భావిస్తే ఆయన ప్రేమను సంపాదించలేము. ఈ విషయం మన పురాణేతిహాసాల వల్లనే గ్రహించవచ్చును.

ఉదాహరణకు మహాభారతాన్నే తీసుకొనవచ్చును. కౌరవ పాండవులకు యుద్ధం అనివార్యమయింది. అన్ని విషయాల్లోనూ పాండవబలం కంటె కౌరవబలం మెరుగ్గా ఉన్నది. పాండవుల సైన్యం కంటె నాలుగక్షవుహిణుల సైన్యం కౌరవులకు ఎక్కువ భీష్మ, ద్రోణ, కర్ణాది మహావీరులు వారి పక్షంలో ఉన్నారు. మితిమీరిన సంపద, వస్తు సమృద్ధి ఉన్నవి. తాము గెల్వగలమనే ధైర్య దుర్యోధనునికి ఉన్నది అయినా లాంఛన ప్రాయంగా శ్రీకృష్ణుని సహాయాన్ని అతడు కోరాడు. తాను వారి పక్షం వచ్చినా యుద్ధం చెయ్యననీ, తనకు బదులుగా సైన్యాన్ని పంపమంటే పంపులాననీ శ్రీకృష్ణుడన్నాడు. అతని ప్రభావాన్ని గుర్తించలేని దుర్యోధనుడు, యుద్ధంచేయని అతడు తన పక్షంచేరితే ప్రయోజనంలేదని తలచి, సైన్యాన్నే కోరాడు. అందువల్ల అతనికి సైన్య సహాయమే జరిగినది. పాండవులు అతని సహాయం కోరగా, తాను యుద్ధం చేయనన్నాడు. శ్రీకృష్ణుడు అవతార పురుషుడనీ, అతడు యుద్ధం చెయ్యకపోయినా తమ పక్షం ఉంటే చాలుననీ, తమ సైన్యం శత్రుసేనకంటె తక్కువగా ఉన్నా, అతని అనుగ్రహంవల తమకు తప్పకుండా విజయం లభించగలదనీ వారి విశ్వాసం. అందువల్ల అతని సాన్నిధ్యమే తమకు కావలెనని వారాతనిని అభ్యర్థించారు శ్రీకృష్ణుడు అర్జునుని రథ సారథ్యం నిర్వహించి, వారికి విజయం అనుగ్రహించాడు. భగవంతుని యెడల నిర్మలమైన భక్తి ఉండుటవల్లనే వారు అతని ప్రేమను చూరగొన్నారు. ★

---

చేతిలో బండ పుచ్చుకుని తండ్రి శవం వేపు వెర్రిచూపులు చూస్తున్న రాముా.

అది చూసి "ఎంత ఘోరం జరిగింది" అనుకుంది.

ఇరుగు పొరుగు మనుషులతో హాలు నిండిపోయింది.

సుజాత మెల్లగా రామూ దగ్గరికొచ్చి — బుజంమీద చెయ్యి వేసింది. రామూ ఈ లోకంలోకి వచ్చాడు.

సుజాతని చూస్తూనే—

"టీచర్ ! టీచర్ నాన్న...!" అంటూ సుజాతకి చుట్టుకుపోయాడు

"ఓరి నాయనోయ్ ! ఎంతపని చేశాడు వేలెడు లేడు, కన్నతండ్రిని కొట్టి చంపాడు. ఈ కాలపుపిల్లలు మరీ బరితెగించిపోయారు పోలీసుల్ని పిలిచి ఈ వెధవని పట్టివ్వండి ! లేకపోతే ఇంకెందరి ప్రాణాలు తీస్తాడో ఈ దుర్మార్గుడు !" ఎవరో అంటున్నారు.

## బాధ్యులెవరు ?

సుజాత రామూని ఇంకా దగ్గరకు తీసుకుంది.

కొద్ది క్షణాలు గడిచాయి.

"పోలీసులు వస్తున్నారు. తప్పుకోండి, తప్పుకోండి" అన్న కేకలు విని సుజాత వులిక్కిపడింది

రామూ భయంగా సుజాతని గట్టిగా కౌగలించుకుని ఏడవసాగాడు

"టీచర్ ! టీచర్ ! నన్ను పోలీసులు పట్టుకెళ్తారా టీచర్ ! వద్దండీ ! నేను జైలు కెళ్ళను నేను బాగా చదువుకోవాలి ! పెద్ద వుద్యోగం చెయ్యాలి ! తమ్ముడికీ, చెల్లెళ్ళకూ బట్టలు కొనాలి ! అమ్మకి మందు కొనాలి ! టీచర్ ! నన్ను తీసుకెళ్ళొద్దని చెప్పండి టీచర్ ! మీరు చెప్పండి."

సుజాత గుండెలు పగిలిపోతున్నాయి. ఎలాగైనా రామూనీ రక్షించాలని వుంది.

"రామూ ! నీకేం భయంలేదు ! నేనున్నాను" అని చెప్పాలని వుంది.

కానీ ...

తను అలా రామూకి ధైర్యం చెప్పి — అతడిని కాపాడగలదాని

"రామూ హంతకుడు కాడండి!

అతడీ హత్య చేయడానికి గల కారణాలేమిటి ?

ఈ హత్యకు పురికొల్పిన పరిస్థితులేమిటి?

అతడెంతవరకూ బాధ్యుడు ?

ఆది ఆలోచించండి !" అని చెప్పాలని వుంది సుజాతకి !

గొంతెత్తి అరవాలని వుంది.

కానీ ఏం చెయ్యలేక పోయింది.

అప్పటికే పోలీసులు రామూని ఈడ్చుకుపోయారు

"రామూ !" అంటూ సుజాత కుప్పగా కూలిపోయింది !